ఫిర్యాదులపై హైడ్రా క్షేత్రస్థాయి పరిశీలన

సిటీ బ్యూరో, మార్చి 14 (నమస్తే తెలంగాణ): అల్వాల్ మండలం తిరుమలగిరిలోని లోతుకుంటలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని భూమి జనరల్ ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదిగా నమోదవ్వగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తమదని పేర్కొంటున్నారు. దీంతో వందకు పైగా ఏక రాలున్న భూమిలో ఎలాంటి కట్టడాలకు అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు. అనంతరం గండిమైసమ్మ మండలం దుండిగల్ లోని బుబ్బఖాన్ చెరువు దిగువున ఉన్న లింగం చెరువు కాలువ పరిసరాలను పరిశీలించారు. బుబ్బ ఖాన్ చెరువు అలుగు, తూముల నుంచి వరద నీరు వెళ్లకుండా నాలాను కబ్జాచేసి నిర్మాణాలు చేపట్టడంతో వరద ముంచెత్తుతోందని స్థానికులు కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. నాలా సమస్యను పరిష్కరించాలని కోర్టు ఆదేశాల నేపథ్యంలో కలసి కట్టుగా నిర్ణయానికి రావాలని అక్కడి నివాసితులకు, రియల్ ఎస్టేట్ సంస్థలకు కమిషనర్ సూచించారు. తర్వాత హఫీజ్ దగ్గర ప్రభుత్వ భూమి కాబ్జాను పరిశీలించారు. టీడీఆర్ కింద లబ్ధిపొంది.. ప్రభుత్వ భూమిని కబ్జా చేశారా? లేదా? అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

గాంధీ దవఖానలో గురువారం అయన నాలుగో నెంబర్ లిఫ్ట్ ఇది

గాంధీలో ఆగిపోయిన లిఫ్టు

భయాందోళనకు గురైన రోగులు

బన్సీలాల్ పేట్ మార్చి 13 : గాంధీ దవాఖానలో లిఫ్టు మధ్యలో ఆగిపోవడంతో రోగులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గురువారం మధ్యాహ్నం నాలుగో నంబరు లిఫ్టు పైకి వెళ్తుండగా హఠాత్తుగా ఐదు, ఆరో అంతస్తులో మధ్యలో ఆగిపోయింది. అందులో ఉన్న 15 మంది గట్టిగా అరవడం మొదలుపెట్టారు. లిఫ్టులో చిక్కుకున్నాం.. డోరు తెరవండి అంటూ కేకలు వేయడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. సాంకేతిక సిబ్బంది పైనున్న వైర్లను సరి చేయడంతో 5 అంతస్తులో లిఫ్టు ఆగింది. దీంతో డోర్ తెరవడం ద్వారా లిఫ్టులో ఉన్న అందరిని క్షేమంగా బయటికి రప్పించారు. 30 నిమిషాల పాటు లిఫ్టులో ఉండిపోయామని, అందులో ఫ్యాన్ కూడా పనిచేయడం లేదని, ఉక్కపోత కారణంగా భయంతో కేకలు వేసామని బాధితులు తెలిపారు. ఈ సంఘటనపై అధికారులను వివరణ కోరగా పరిమితికి మించి ఓవర్ లోడ్ తో వెళ్లడంవల్ల లిఫ్టు ఆగిందని, వెంటనే తమ సిబ్బంది అక్కడికి చేరుకొని డోర్ ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు.

సమాచారం ఇవ్వండి.. ట్రాఫిక్ పోలీసుల సూచన

సిటీబ్యూరో, మార్చి 13 (నమస్తే తెలంగాణ): నగరంలో ఏదైన ప్రాంతాల్లో చాలా కాలంగా విడిచిపెట్టి ఉన్న వాహనాలను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నగర ట్రాఫిక్ జాయింట్ సీపీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల 15 ఫిర్యాదులు వచ్చాయని అందులో ఇప్పటికే 5 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఇందిరా పార్క్ వద్ద ట్రాఫిక్ జామ్ దృశ్యం

పండుగలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

పోలీసు అధికారులకు సూచనలిస్తున్న సీపీ సీవీ ఆనంద్

సిటీ బ్యూరో, మార్చి 13 (నమస్తే తెలంగాణ): రంజాన్ మాసంలోని రెండో శుక్రవారం, హోలీ పండుగ 35 ఏండ్ల తర్వాత ఒకేసారి వచ్చాయని, రెండు వేడుకలు శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ పోలీసులకు సూచించారు. హైదరాబాద్ సిటీ పోలీసు అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి జోన్ లోని సున్నితమైన, ముఖ్యమైన ప్రాంతాల్లో పికెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు పండుగలు సజావు గా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అసాంఘిక శక్తులు, వెగా బాండ్ లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రంగుల హోలీ మీ జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. లా అండ్ ఆర్డర్ అడిషినల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ చైతన్య కుమార్, అన్ని జోనల్ అధికారులు పాల్గొన్నారు.

నకిలీ కరెన్సీ చలామణి కేసులో ఏడుగురు అరెస్ట్

నకిలీ కరెన్సీ కేసులో పోలీసులు అరెస్టు చేసిన నిందితులు చిత్రంలో స్వాధీనం చేసుకున్న నకిలీ, ఒరిజినల్ కరెన్సీ, సెల్ ఫోన్లు

మన్సూరాబాద్, మార్చి13: నకిలీ ఇండియన్ కరెన్సీని చలామణి చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న కేసులో ఏడుగురిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్ పల్లి, నిజాంపేటకు చెందిన చిన్న మాణిక్యరెడ్డి(49) పెద్ద అంబర్‌పేట్, శబరి హిల్స్ కాలనీలో నివాసముంటున్నాడు. ఫైనాన్స్ వ్యాపారస్తుడైన మాణిక్యరెడ్డి అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో.. ఆన్లైన్లో డబ్బులు సంపాదించే మార్గాన్ని ఎంచుకున్నాడు. నకిలీ కరెన్సీ వ్యాపారం చేసే గుజరాత్ కు చెందిన సురేష్ అలియాస్ సురేష్ బాయ్ ని పరిచయం చేసుకున్నాడు. నకిలీ కరెన్సీ అవసరాన్ని సురేష్ కు తెలియజేశాడు. సురేష్ కు ఒరిజినల్ ఇండియన్ కరెన్సీ ఒక లక్షను అందజేసి రూ. 11.50 లక్షల నకిలీ కరెన్సీని తీసుకున్నాడు. నల్గొండ జిల్లా, దోమల పల్లె మండలం, పరపల్లిగూడెం కు చెందిన మామిళ్ళ జంగయ్య(34), రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, లోయపల్లి కి చెందిన బిలకంటి భరత్ కుమార్(36), మహబూబ్‌నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండలం, ముచ్చింతల గ్రామానికి చెందిన జెల్లా వెంకటేష్ (31), రంగారెడ్డి జిల్లా, మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన డొంకని సత్యనారాయణ(40), రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్, శబరి హిల్స్ కాలనీకి చెందిన గుండాల వెంకటేష్(28)ను మాణిక్య రెడ్డి కలుసుకొని నకిలీ కరెన్సీ వ్యాపారంపై తెలిపారు. మామిళ్ళ జంగయ్య పలువురిని మాణిక్య రెడ్డి వద్దకు తీసుకువచ్చి లక్ష ఒరిజినల్ కరెన్సీని అప్పగించి.. నాలుగు లక్షల నకిలీ కరెన్సీని పలుమార్లు ఇప్పించాడు. గురువారం శివశంకర్ ఒరిజినల్ కరెన్సీ రూ. 4 లక్షలు తీసుకొని హైదరాబాద్ కు వచ్చాడు. నకిలీ కరెన్సీ మార్పిడి విషయంపై ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎల్బీనగర్, చింతలకుంట ఓల్డ్ చెక్ పోస్ట్, మ్యాక్ డోనాల్డ్స్ ఎదురుగా మాణిక్య రెడ్డి, మామిళ్ల జంగయ్య, బిలకంటి భరత్ కుమార్, జెల్లా వెంకటేష్, డంకని సత్య నారాయణ, గుండాల వెంకటేష్ కె శివ శంకర్ ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 11.50 లక్షల నకిలీ ఇండియన్ కరెన్సీ, రూ. 4 లక్షల ఒరిజినల్ కరెన్సీ, 7 సెల్ ఫోన్లు, హోండా సిటీ కారు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ కరెన్సీని సరఫరా చేసిన అహ్మదాబాద్ కు చెందిన సురేష్‌ఫరారీలో ఉన్నాడు. నిందితులైన ఏడుగురుని పోలీసులు రిమాండ్ కు తరలించారు.

వోక్సెన్‌తో ఎమ్ఎస్‌కే భాగస్వామ్యం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: వోక్సెన్ యూనివర్సిటీతో భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్ఎస్‌కే ప్రసాద్ జట్టు కట్టాడు. ప్రతిభ కల్గిన యువ క్రికెటర్లను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రసాద్ పేర్కొన్నాడు. అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు కల్గిన వోక్సెన్ యూనివర్సిటీతో, ఎమ్ఎస్‌కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, సిక్స్ ఎస్ స్పోర్ట్స్‌లో ఎంవోయూ కుదుర్చుకున్నాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ 'ఐపీఎల్ మొదలైనప్పుడు పదేండ్ల కాలానికి టీవీ ప్రసార హక్కుల కోసం 7వేల కోట్లకు అమ్ముడు పోతే, ప్రస్తుతం ఐదేండ్లకే 50వేల కోట్లకు చేరుకుంది. ఐపీఎల్ బ్రాండ్‌వాల్యూ ఎంత పెరిగిందో ఇక్కడే అర్థమవుతుంది. యువ క్రికెటర్లు ఆర్థికంగా బలపడేందుకు ఐపీఎల్ మంచి అవకాశం. క్రికెటర్లను వెలుగులోకి తీసుకొచ్చేందుకు యూనివర్సిటీల పాత్ర చాలా కీలకం. యూనివర్సిటీ సదుపాయాలను సరిగ్గా వాడుకుంటూ ప్రతిభను గుర్తిస్తాం' అని అన్నారు.

హంగామా చేస్తే కఠిన చర్యలు

సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

సిటీబ్యూరో, మార్చి 13 (నమస్తే తెలంగాణ): హోలీ పండుగ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మద్యం మత్తులో వాహనాలపై తిరుగుతూ హంగామా చేస్తే కఠిన చర్యలు తప్పవని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి హెచ్చరించారు. ముఖ్యంగా వీధుల్లో లేదా రోడ్లపై ట్రిపుల్ రైడింగ్ చేస్తూ లేదా గుంపులుగా వాహనాలపై తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. శుక్రవారం ఉదయం 6గంటల నుంచి రేపు ఉదయం 6గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని, ప్రజలు నియమాలు పాటించాలని సూచించారు. పరిచయం లేనివారు, దారిన పోయేవారిపై రంగులు చల్లినా, ఇష్టంలేని వారిపై బలవంతంగా రంగులు చల్లినా చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. మద్యం అమ్మకాలపై నిషేధం ఉన్నందున ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

16న మహిళల కోసం జాబ్ మేళా

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, మార్చి 13 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీసులు మహిళల కోసం ప్రత్యేకంగా మెగా జాబ్ మేళాను ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నాగోల్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్‌లో నిర్వహించే ఈ జామ్ మేళాలో50కిపై కంపెనీలు పాల్గొంటాయని, 500 లకుపైగా ఉద్యోగులను ఎంపిక చేసుకుంటాయని తెలిపారు. ఈ మెగా జాబ్ ఫెయిర్‌లో పాల్గొనే వారు https://lu.ma/22ladcu2 తమ పేర్లను రిజిస్టేషన్ చేసుకోవాలని సూచించారు.

ఆస్తికోసం తల్లిని చంపిన కొడుకు

శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్లగూడలో ఘటన

నిందితుడు ప్రకాశ్

శంషాబాద్ రూరల్, మార్చి 13 ఆస్తికోసం తల్లిని కొడుకు చంపేసిన సంఘటన బుధవారం అర్ధరాత్రి శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు రాళ్లగూడ రాఘవేంద్రకాలనీలో నివాసముంటున్న రాచమల్ల చంద్రకళ(55) ఇద్దరు కుమారులతో కలిసి జీవనం సాగిస్తుంది. పెద్దకొడుకు రాచమల్ల ప్రకాశ్(38)కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతకొంత కాలం నుంచి రాఘవేంద్రకాలనీలో ఉన్న 100 గజాల ఇంటిని ఇద్దరు అన్నదమ్ములకు పంచి ఇవ్వాలని ప్రకాశ్ తల్లిని తరచూ వేధిపులకు గురి చేస్తున్నాడు. బుధవారం రాత్రి సమయంలో మద్యం మత్తులో తల్లితో గొడవపడి ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌ను తలపై వేయడం, కట్టెలతో తలపై బాదడంతో తీవ్ర గాయాలైన ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ప్రకాశ్‌ను పోలీసులు ఆదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పెండ్లి కాలేదని యువతిని నమ్మించి...

వెంగళరావునగర్, మార్చి 13: భార్యాబిడ్డలుండగా తనకింకా పెండ్లి కాలేదని మరో యువతికి దగ్గరై మాయమాటలతో ఆమెని లోబర్చుకున్నాడు. శారీరకంగా యువతిని వాడుకుని మోజు తీరాక తనకు పెండ్లి అయి ఇద్దరు పిల్లలు ఉన్నారనే నిజం బయటపెట్టాడు. పెండ్లి చేసుకోమని చెప్పడంతో దాడి చేసి పారిపోయిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బాపునగర్ లో నివాసముండే శ్యామ్ లాల్ (30) బోటిక్ షాపు నిర్వహిస్తుంటాడు. మధురానగర్ లో మూడేండ్ల క్రితం ఓ యువతితో పరిచయం ఏర్పడింది. శ్యామ్ లాల్ కు పెండ్లి అయి ఇద్దరు పిల్లలు ఉన్న విషయాన్ని దాచిపెట్టి.. తనకు పెళ్లి కాలేదని ఆమెతో అబద్ధం చెప్పాడు. ప్రేమించానని..పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. పెండ్లి విషయమై ప్రియుడిని నిలదీయడంతో ఆమెని కొట్టి వెళ్లిపోయాడు. బాధిత యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లిఫ్టులో ఇరుక్కుని బాలుడు మృతి

మెహిదీపట్నం మార్చి 13: లిఫ్టులో ఇరుక్కుని బాలుడు (5) మృతి చెందిన సంఘటన ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలోని ముస్తఫా అపార్ట్మెంట్లో శ్యామ్ బహదూర్ వాచ్‌మెన్ పని చేస్తున్నాడు. ఈ అపార్ట్మెంట్ లో మేన్స్ హాస్టల్ నిర్వహిస్తున్నారు. శ్యామ్ బహదూర్ కుమారుడు సురేందర్ (5)బుధవారం రాత్రి ఆడుకోవడానికి వెళ్లి 10 గంటల వరకు కనిపించలేదు. అపార్ట్మెంట్లో వెతుకుతుండగా కొద్ది సేపటికి లిఫ్టు గోడ లో ఇరుక్కుని కనిపించడంతో శ్యాంబహదూర్ స్థానికుల సహకారంతో బాలుడిని అందులో నుంచి తీశాడు. అపస్మానిక స్థితిలో ఉన్న బాలుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన డాక్టర్లు బాలుడు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గురువారం బాలుడి మృతదేహానికి ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది. సంఘటన స్థలాన్ని నాంపల్లి ఎమ్మెల్యే మమ్మద్ మాజీద్ హుస్సేన్ సందర్శించి బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

భార్యాభర్తల మధ్య గొడవలు .. భార్య హత్య



పద్మ(ఫైల్)

ఎర్రగడ్డ, మార్చి 13: భార్యాభర్తలు తరచూ గొడవలుపడి భార్యను హత్య చేసిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్ గాంధీ నగర్ లో నరేందర్, పద్మ(50) దంపతులు నివసిస్తున్నారు. పాల వ్యాపారం చేసుకునే వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో బుధవారం భార్యాభర్తలు గొడవపడ్డారు. సహనం కోల్పోయిన భార్య భార్య గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం భర్త పోలీసులకు లొంగిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నరేందర్, పద్మలకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

దర్శకుడిపై దాడి.. కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి13: వేగంగా వాహనాన్ని నడుపుతూ ఓవర్ టేక్ చేయడాన్ని ప్రశ్నించిన యువకుడిపై దాడికి పాల్పడిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.., కొడంగల్ ప్రాంతానికి చెందిన మిర్జాపురం అశోక్ తేజ(28) అనే యువకుడు జూబ్లీహిల్స్ రోడ్ నెం 5లో నివాసం ఉంటూ దర్శకుడిగా పనిచేస్తున్నాడు. మాదాపూర్‌లో యాడ్ షూటింగ్ గురించి చర్చించేందుకు వెళ్లి బుధవారం తెల్లవారుజామున తన బైక్ మీద ఇంటికి బయలుదేరాడు. జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లోని డైమండ్ హౌజ్ సమీపంలోకి రాగానే రెండు బైక్‌లపై అతివేగంతో నలుగురు యువకులు దూసుకువచ్చారు. ఎందుకు అంతవేగంతో డ్రైవింగ్ చేస్తారంటూ అశోక్ తేజ వారిని ప్రశ్నించాడు. దీంతో మాటామాటా పెరగడంతో వారిలో ఓ వ్యక్తి కర్రతో అశోక్‌తేజ తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు గురువారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

TOURS & TRAVELS

★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094. NT-00058

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

VEHICLE FOR SALE

★M/s IndusInd Bank Ltd. Vehicle for Sale as is where condition through Open Auction Commercial Vehicle: TS 07 UN 1358, Model 2023 AL ECOMET 1615. Ph: 9246242516. NT-330656

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

CHANGE OF NAME

★I, ASHA DEVI, W/o. Rajendra Kashinath Kulkarni, R/o. Plot No. 17, GK Colony, Sainikpuri (PO), Medchal-Malkajgiri (Dt.), Telangana-500 094, have Changed My Name to ASHA RAJENDRA KULKARNI for all purposes. NT-13556

★I, SRISAILAM YADAV BASARAM, S/o. Narshima Yadav Basaram, R/o. H.No. 2-17/18, Kowkoor, Medchal-Malkajgiri, Hyd., T.G. B.SRIDHAR, S/o. B.B.Narsimha (Wrong Name). Originally My Name as SRISAILAM YADAV BASARAM, S/o. Narshima Yadav Basaram. NT-329873

★I, BHUMI JAIN, D/o. Paras Doshi, R/o. 16-2-705/1/12/C, Professors Colony , New Malakpet, Hyderabad-36 is Changing My Name from BHUMI to BHUMI JAIN for all purposes. NT-331057

CHANGE OF NAME

★I, GADDAPORLA NAGABHUSHANAM, S/o. Pentaiah, R/o. 1-8-747/11/62, Baghlingampally, Nallakunta, Hyderabad-44, have Changed My Daughter Name GADDAPORLA LASYA SAI to GADDAPORLA NAGA NIKHILA. NT-329133

LOST

★I, R.THANGA RAJ, S/o. S.Ramanath, R/o. H.No. 1-250, Vtnobhan Nagar, Nr. Vayupuri Bus Stop, Ambedkar Nagar, Ramakrishnapuram, Hyd. I Lost My Original Sale deed Documents No. 13425/1984, Survey Nos. 574, 575, 576, 580, 581 & 585, while travelling from Nadergul to Ramakrishnapuram. If anyone found, plz. Call: 9347382598. NT-329873

★I, KALLU VENKAT REDDY, S/o. Late K.Narayana Reddy, R/o. H.No. 7-73/3, Sai Nagar Colony, Pedda Amberpet (V), Abdullapurmet (M), R.R. Dist., T.S. My Original Link Sale Deed Document No. 2192/1992, has been Lost by me while travelling from Hayathnagar to Pedda Amberpet by Bike. If anybody found, please Contact: 9391381275. NT-331056

★I, DESI REDDY SRINIVAS REDDY, S/o. D.Vijaya Reddy, R/o. H.No. 8-5-247/4, Plot No. 133, Madhava Nagar, Karmanghat, Saroornagar, R.R. Dist., T.S. I have Lost My Original Document No. 5305/2023, while I was travelling by Bike on 23-12-2024 from Bairamalguda to L.B. Nagar for getting Xerox Copies. If anybody found, please Contact: 9701569829. NT-Jella

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- ప్రకటనల కోసం "నమస్తే తెలంగాణ" ప్రతినిధులను సంప్రదించండి. Cell: 9848077857

బంజారాహిల్స్ : 9182777805 | ఉప్పల్, కార్ఖానా : 9182777209 | జర్నలిస్ట్ కాలనీ, పెంపుడుపల్లి : 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | B.N.రెడ్డి నగర్, మణికొండ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

స్నేహం..ప్రేమ.. పెండ్లి పేరుతో మోసాలు

- షీ టీమ్స్‌ను ఆశ్రయిస్తున్న బాధితులు
- నెల రోజుల్లో 187 మంది పోకిరీలు అరెస్ట్
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, మార్చి 13 (నమస్తే తెలంగాణ): తమతో పాటే పనిచేస్తుంటారు.. కొన్నాళ్లు స్నేహితులుగా ఉంటూ... ఆ తర్వాత నిన్ను ప్రేమిస్తున్నాను పెండ్లి చేసుకుంటానంటూ నమ్మిస్తారు. వారి మాటలు నమ్మి ఒకే చెబితే.. కొన్నాళ్లు కలిసి తిరిగి.. పెండ్లి ప్రస్తావన వచ్చేవరకు నీవెవరు.. అంటూ ముఖం చాటేస్తుంటారు.. ఇలాంటి వారిపై బాధితులు షీ టీమ్స్‌ను ఆశ్రయిస్తూ మోసం చేసిన వారికి బుద్ధి చెబుతున్నారు. రాచకొండ షీ టీమ్స్‌కు బాధిత మహిళలు ఫిర్యాదులు చేస్తుండడంతో కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో రాచకొండ షీ టీమ్స్‌కు వచ్చిన ఫిర్యాదులు, రెడ్ హ్యాండెడ్‌గా 187 మంది పోకిరీలు పోలీసులకు దొరికిపోయారు. ఇందులో కేసుల తీవ్రతను బట్టి చర్యలు తీసుకున్నట్లు రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ వెల్లడించారు. బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను వదిలి పెట్టేది లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని షీ టీమ్స్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు ప్రజలకు సూచిస్తున్నారు. కమిషనర్ ఆదేశాలతో షీ టీమ్స్ ప్రతి రోజు బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయి ఆపరేషన్లు చేస్తున్నాయి. ఇలా చేయడంతో గత నెలలో పట్టుబడ్డ 187 మంది పోకిరీలలో 122 మంది మేజర్లు, 65 మంది మైనర్లు ఉన్నారు. వీరికి ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ ఆఫీస్ ప్రాంగణంలోని ఉమెన్ సేఫ్టీవింగ్ ఆఫీసులో కౌన్సిలింగ్ నిర్వహించారు. గత నెలలో షీ టీమ్స్‌కు 241 ఫిర్యాదులు అందాయని, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేస్తున్నారని డీసీపీ వెల్లడించారు.

షాపు ముందు కూర్చోవద్దని చెప్పినందుకు దాడి... వ్యాపారి మృతి

మృతుడు జాకీర్ ఖాన్ (ఫైల్ ఫొటో)

సైదాబాద్, ఫిబ్రవరి13 : కిరాణం దుకాణం ముందు కూర్చోవద్దని చెప్పినందుకు వ్యాపారిపై దాడిచేయడంతో అతడు మృతి చెందిన సంఘటన కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. హఫీజ్‌బాబానగర్‌కు చెందిన జాకీర్‌ఖాన్ (62) స్థానికంగా కిరణం దుకాణం నడిపిస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి మజీద్‌కు వెళ్లి నమాజ్ చేసిన తర్వాత షాపుకు వచ్చాడు. సమీపంలో ఉన్న ఆల్ అరబిక్ పాన్‌షాప్‌కు వచ్చిన కొంతమంది యువకులు కిరాణం దుకాణానికి అడ్డంగా కుర్చీలు వేసుకొని కూర్చున్నారు. షాపు ముందు కూర్చీలు వేసుకొని కూర్చోవద్దని, నా గిరాకీ దెబ్బతింటుందని జాకీర్ ఖాన్ వారికి నచ్చజెప్పాడు. దీంతో అతనితో వాగ్వాదానికి దిగి ఒక్కసారిగా అందరూ కలిసి దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించటంతో వారు రాగానే వారిపై కూడ దాడి చేయటంతో గాయాలయ్యాయి. గతంలో జాకీర్‌ఖాన్‌కు ఓపెన హార్ట్ సర్జరీ జరగడంతో ఒక్కసారిగా కుప్పకూలి కిందపడిపోయాడు. చికిత్స నిమిత్తం డీఆర్‌డీవో అఫోలో దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పోలీసు అధికారులు సందర్శించి వివరాలను సే